నేటి నుంచి యోగా శిక్షణ

జగద్గిరిగుట్ట: కుత్బుల్లాపూర్ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం నుంచి మంగళ వారం వరకు శ్రీదేవి అయ్యంగార్ ద్వార యోగా శిక్షణ ఉంటుందని నిర్వాహకులు శుక్ర వారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 నుంచి 7 గంటల వరకు శ్రీ అన్నపూర్ణ అన్న దాన నిధి సౌజన్యంతో యోగా శిక్షణ ప్రారం భించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పద్మారావును శంభీపూర్ పరామర్శ



పద్మారావును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్: సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారా వును బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శం భీపూర్ రాజు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల ఉత్తరాఖండ్ పర్యటనలో పద్మారావు అస్వస్థకు గురై గుండెకు శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలిసిందే. పద్మారావును ఆయన నివాసంలో కలిసి యోగ క్షేమాలను తెలుసుకు న్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ బాలమల్లు, కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

దుండిగల్: ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ శంభీ పూర్ 26వ వార్డులో శుక్రవారం తన సొంత నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నూతనంగా నిర్మించనున్న కమాన్, బీరప్ప ఆలయం వద్ద నిర్మించనున్న ఆలయ మెట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. గడిచిన ఐదు సంవత్సరాల్లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద సహకా రంతో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అర్కల అనంత స్వామి, వార్డు ప్రెసిడెంట్ గండిగూడెం రమేష్, నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వెజిటేబుల్ డే



కార్యక్రమంలో విద్యార్థులు

జీడిమెట్ల: శరీరానికి అధిక పోషకాలు అందిం చే కూరగాయల యొక్క ప్రాముఖ్యతను చిన్నారులకు వివరించాలని, వారు కూరగా యలు తినేలా చేయాలని సత్యవాణి స్కూల్ డైరెక్టర్ దీప్తిరెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశా లలో ప్రీప్రైమరీ విద్యార్థులకు వెజిటేబుల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు వివిధ రకాల కూరగా యలను ప్రదర్శించారు. అనంతరం ఉపాధ్యా యులు పిల్లలకు కూరగాయల ప్రాముఖ్య తను వివరించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



కుత్బుల్లాపూర్: నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని చింతల్ రాయల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ ఆధ్వర్యంలో ఉప కమిషనర్ నరసింహ, రెవెన్యూ అధికారి గిరిబాబు పర్యవేక్షణలో పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఉప కమి షనర్ మాట్లాడుతూ.. వయోజనులందరూ ఓటు హక్కు పొందాలన్నారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు శనివారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు.

రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ పరీక్షలో విద్యార్థిని ప్రతిభ

జీడిమెట్ల: రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో జడ్పీహెచ్ఎస్ జీడిమెట్ల 10వ తరగతి విద్యార్థిని డి.స్పందన సెకండ్ ర్యాంక్ సాధించింది. స్పం దన రెండవ ర్యాంకు సాధించడం పట్ల డీఈఓ విజయకుమారి గైడ్ టీచర్ అరుణజ్యోతి, సోషల్ ఫోరం జిల్లా గౌరవాధ్యక్షులు మదన్‌రెడ్డిని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మరియారాణిలను అభినందించారు. అనంతరం విద్యార్థిని స్పంద నకు డీఈఓ విజయకుమారి సర్టిఫికెట్‌తో పాటు జ్ఞాపికను అందజేశారు.



పదవి లేకున్నా ప్రజా సేవ చేయాలి

- ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే వివేకానంద్
- ముగిసిన నిజాంపేట్ కార్పొరేషన్ చివరి సమావేశం
- పాలకవర్గానికి సన్మానం



పాలక వర్గంతో ఎంపీ ఈటల రాజేందర్

నిజాంపేట్: పదవి లేకున్నా ప్రజా సమస్యల పరి ష్కారానికి కృషి చేయాలని ఎంపీ ఈటల రాజేం దర్, ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ చివరి సర్వ సభ్య సమా వేశం శుక్రవారం జరిగింది. మేయర్, కార్పొరేట ర్లను ఘనంగా సన్మానించారు. కార్పొరేషన్ అభివృ ద్ధికి తమ వంతు పని చేస్తామన్నారు. సమావేశానికి మొదటిసారి ఎంపీ హాజరయ్యారు.

ఆత్మీయ పలకరింపులు

కార్పొరేటర్లు ఒకరికొకరు అందరూ ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఐదు సంవత్సరాల క్రితం జరిగిన ఎన్నికల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసు కున్నారు. అప్పట్లో కార్పొరేటర్లందరూ బీఆర్ఎస్‌కు చెందిన వారే. కేవలం ఆరుగురు మాత్రమే స్వతం త్రంగా గెలిచారు. ప్రస్తుతం కొంత మంది కార్పొ రేటర్లు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు.

కార్పొరేటర్లకు సన్మానం

మేయర్ కొలను నీలా గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎం పీ, ఎమ్మెల్యే, కార్పొరేటర్లకు, కోఆప్షన్ సభ్యులకు ఘనంగా సన్మానం చేశారు. అదే విధంగా అన్ని విభాగాల అధికారులకు సైతం సన్మానం చేసి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, కార్పొరేటర్లు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద

ఇంకెన్ని సార్లు దరఖాస్తు చేయాలి!

- రేపు మాపు అంటూ కాలయాపన తగదు
- అర్హులకు పథకాలు అందకుంటే పోరుబాట
- ఎమ్మెల్యే వివేకానంద



వార్డు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద

నిజాంపేట్: సంక్షేమ పథకాల కోసం ప్రజలు ఇంకెన్ని సార్లు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకా నంద ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని రాజీవ్ గృహక ల్పలో నిర్వహించిన వార్డు సభకు హాజరై మాట్లా డారు. ఆరు నెలలుగా రేషన్ కార్డులు రేపిస్తాం, మాపిస్తాం అంటూ ప్రభుత్వం కాలయాపన చేస్తుం దని విమర్శించారు. ప్రస్తుతం వార్డు సభల ద్వారా దరఖాస్తు తీసుకుంటే గతంలో చేసిన సర్వేల ద్వారా తీసుకున్న సమాచారం, దరఖాస్తులు దేనికని ప్రశ్నిం చారు. ప్రభుత్వానికి ఇప్పుడు ఉన్న జాబితా తుది జాబితానా?, అర్హుల జాబితానా?, దరఖాస్తు దారుల జాబితానా? అనేది స్పష్టత లేదని ఎద్దేవా చేశారు. 26న అర్హుల జాబితా ప్రకటిస్తామంటున్న ప్రభుత్వం దరఖాస్తులను తీసుకుంటూ ఇంకా అర్హుల జాబితాను తయారు చేయకుండా ప్రజలను గందరగోళానికి గురి చేస్తుందని అన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామంటున్న ప్రభుత్వం ప్రజలకు ఎంతో మేలు చేసే కేసీఆర్ కిట్టు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను బంద్ చేసిందని ప్రజలు బాధపడుతున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందకుం టే పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, కార్పొరేటర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలి

దుండిగల్: తండా ప్రాంతంలో నివసించే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కౌన్సిలర్ శంకర్ నాయక్ అన్నారు. దుం డిగల్ మున్సిపాలిటీ 27వ వార్డులో శుక్రవారం జరి గిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తం డా ప్రాంతంలో గతంలో సుమారు 500 మందికి పైగా రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకుంటే కేవలం 23 మందికి మాత్రమే మంజూరు చేయడం ఏంటని అధికారులను ప్రశ్నించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్లకు వేలాది మంది దరఖాస్తులు చేసుకు న్నారని, ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్లు మం జూరు చేయాలని అధికారులను కోరారు. కార్యక్ర మంలో వార్డు అధికారి విజయ్, ఆర్పీ అధ్యక్షురాలు శాంత, మంజుల అధికారులు పాల్గొన్నారు.



వార్డు సభలో పాల్గొన్న కౌన్సిలర్ శంకర్‌నాయక్

ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడితే ఉపేక్షించబోం

- ఎంపీ ఈటల రాజేందర్
- మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు



అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

కుత్బుల్లాపూర్: డ్రైనేజీకి అడ్డుగా గోడ నిర్మించడం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటు న్నారని, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చ రించారు. కొన్ని నెలలుగా మురుగునీరు నిల్వ వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్న కొంపల్లి పట్టణ పరిధిలోని చబ్రాస్ విల్లాస్, రాయల్ పార్క్, అవని గార్డెన్స్, నూజివీడు సీడ్స్, అపర్ణ పామ్ గ్రోవ్, సిల్వర్ లీఫ్ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. కమిషనర్, వంపు ప్రాంతంలో స్థలం ఉన్న భూ యజమానులతో మాట్లాడారు. డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లకుండా ఓ ప్రహరీ అడ్డంగా ఉండటంతో జేసీబీతో కాంక్రీట్ గోడకు రంధ్రం చేయించి మురుగు సాఫీగా వెళ్లేలా చేశారు. కార్య క్రమంలో బీజేపీ జిల్లా కన్వీనర్ డా.మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, కొంపల్లి పట్టణ అధ్యక్షులు సతీష్ సాగర్, రాష్ట్ర నాయకులు సరిత రావు, జిల్లా నాయకులు శివాజీ రాజు, జనార్దన్ రెడ్డి, నాయ కులు గోపాల్ రెడ్డి, మాధురి, మహేందర్ సాగర్, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సూరారం డివిజన్ అధ్యక్షుడిగా కేశవ్‌యాదవ్



మద్ద కేశవ్‌యాదవ్

సుభాష్‌నగర్: బీజేపీ సూరారం డివిజన్ అధ్య క్షుడిగా మద్ద కేశవ్ యాదవ్ నియమితుల య్యారు. ఈ మేరకు జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కేశవ్‌యాదవ్ మాట్లాడుతూ.. తనపై పార్టీ నాయకత్వం ఉం చిన బాధ్యతలకు న్యాయం చేస్తానన్నారు.

మూడు షాపులు దగ్ధం

నిజాంపేట్: నిజాంపేట్‌లోని ఓ వ్యాపార సముదాయంలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు జరిగి మొత్తం మూడు షాపులు తగ లబడ్డాయి. ఈ ఘటన శుక్రవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఓ టిఫిన్ సెం టర్‌లో మంటలు చెలరేగి పక్కనే ఉన్న మరో రెండు షాపులకు సైతం మంటలు వ్యాపిం చాయి. దీంతో షాపులు తగులబడ్డాయి. పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే ఫైరింజన్ సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఎవ్వరికీ ఎలాంటి గాయాలు కానప్పటికి ఆస్తి నష్టం జరిగింది. గ్యాస్ లీకు కావడంతోనే పేలి మంటలు వ్యాపించినట్లు తెలుస్తోంది.

డంప్ చేసిన డ్రమ్ములను తీయించరా?



రోడ్డు పక్కన డంప్ చేసిన డ్రమ్ములు

జీడిమెట్ల: నెలల తరబడి రోడ్డు పక్కన డంప్ చేసిన డ్రమ్ములను అక్కడ నుంచి తొలగించేలా అధికా రులు చర్యలు తీసుకోవాలని సుభాష్‌నగర్ ప్రజలు కోరుతున్నారు. గంపలబస్తీ సుభాష్‌నగర్‌లలో కొం తమంది రసాయన డ్రమ్ముల వ్యాపారం నిర్వహిస్తు న్నారు. వీరంతా వివిధ రసాయనాల పరిశ్రమల నుంచి తీసుకువచ్చిన వేలాది డ్రమ్ములను రోడ్డు పక్కన డంప్ చేసి కనీసం వాహనాలకు పార్కింగ్ లేకుండా చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికా రులకు స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. ప్రభుత్వ స్థలంలో దర్జాగా డంప్ చేసిన డ్రమ్ములను రోడ్లపై నుంచి తీయించాలని ప్రజలు కోరుతున్నారు.

చిత్తారమ్మ సన్నిధిలో నేడు అన్నదానం

సుభాష్‌నగర్: గాజులరామారం చిత్తారమ్మదేవి జాతరలో భాగంగా శనివారం అన్నదాన కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కూన అనంతయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి బాలరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే అన్నదాన కార్యక్రమా నికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రానున్నట్లు తెలిపారు. ఈ నెల 17 నుంచి ప్రారంభమైన అమ్మవారి జాతర అన్నదానంతో ముగియనుం దన్నారు. కార్యక్రమానికి వేలాది సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

వాకింగ్ ట్రాక్ చుట్టూ స్ట్రీట్ లైట్ల ఏర్పాటు



జగద్గిరిగుట్ట: పేట్ బషీరాబాద్ ఆర్టీవో కార్యాలయం సమీపంలోని అల్లం చెరువు వాకింగ్ ట్రాక్ చుట్టూ శుక్రవారం స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేశారు. ఇటీవల ఈ పార్కును ఆధునికీకరించారు. రాత్రిపూట స్ట్రీట్ లైట్లు లేక వాకర్స్ ఇబ్బందులు పడుతున్న విషయం పై అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో సర్కిల్ డీఈ రఘుపతి రెడ్డి శుక్రవారం స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేశారు. జీడిమెట్ల డివిజన్ పరిధిలో ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉన్న ఈ చెరువు గతంలో ఆక్రమణకు గురవుతున్న నేపథ్యంలో చెరువుకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేశారు. వాకింగ్ ట్రాక్, పచ్చని చెట్లు, ఇతర మొక్కలను నాటి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు.

మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం



సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న మేయర్ నీలాగోపాల్‌రెడ్డి తదితరులు

నిజాంపేట్: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిం డమే లక్ష్యమని మేయర్ కొలను నీలా గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నిజాంపేట్‌లోని రాజీవ్ గృహక ల్పలో 31, 32, 33 డివిజన్లలో సీసీ రోడ్లను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కమిష నర్ సాబేర్ అలీ, కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, కాం గ్రెస్ సీనియర్ నాయకుడు కొలను శ్రీనివాస్‌రెడ్డి, వెం గయ్య, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌పై ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

జీడిమెట్ల: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌పై ఎన్ ఎస్‌యూఐ నాయకులు శుక్రవారం జీడిమెట్ల ఇన్ స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రామ మందిర ప్రతిష్ఠా పన సందర్భంగా భారతదేశం నిజమైన స్వాతం త్ర్యం సాధించిందని వ్యాఖ్యలు చేయడం సమరయో ధుల త్యాగాలను అవమానించడమే అని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయనపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాజేష్, కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి దొర అరుణ్, ఎన్ఎస్‌యూఐ 128, 131 డివిజన్ అధ్యక్షులు బాలకృష్ణ, అజీజ్, నియోజ కవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, రవి కిరణ్, గురు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఫిర్యాదును పరిశీలించి పరిష్కరిస్తున్నాం



పనులను పరిశీలిస్తున్న డీజీఎం రాజేష్

చింతల్: తాగునీరు, భూగర్భ డ్రైనేజీ సమస్యలపై ప్రతి ఫిర్యాదును పరిశీలించి సమస్యను పరిష్కరిస్తు న్నామని చింతల్ సబ్ డివిజన్ డీజీఎం రాజేష్ అన్నారు. శుక్రవారం చింతల సబ్ డివిజన్ పరి ధిలోని చింతల్ సెక్షన్ మేనేజర్ శివప్రసాద్‌తో కలిసి సుభాష్ నగర్‌లో ఆయన డిస్టిలింగ్ పనులను పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. సుభాష్‌నగర్‌లో ఏర్పడిన భూగర్భ సమస్య నేటితో తీరుతుందన్నారు. భూగర్భ డ్రైనేజీ డిసిల్టిం గ్‌లో భాగంగా ప్రతి జట్టింగ్ మిషన్ వారికి కేటా యించిన నిర్ణీత కొలతల మేర పని పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సిబ్బంది పనులు చేసే క్రమంలో మ్యాన్‌హోల్‌లో దిగకుండా పనులు పూర్తి చేయాలని, రక్షణ పరికరాలు ధరించి పనులు కొనసాగించాలన్నారు.

అభినందనలు



సాక్షి, సిటీబ్యూరో: నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్‌లో ఎస్వీనగర్ డే స్కాలర్ చైతన్య పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. రెండో లెవెల్‌కు మొత్తం 140 మంది విద్యార్థులు ఎం పికయ్యారని ప్రధానోపాధ్యాయులు సుభాషిణి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల ఏజీఎం శివరామకృ ష్ణం, జోనల్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ అభినంద నలు తెలిపారు.

జూనియర్‌పై దాడి చేసిన సీనియర్ విద్యార్థి

- మాటామాటా పెరిగి ఘర్షణ
- దుండిగల్ పీఎస్‌లో కేసు నమోదు

దుండిగల్: మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ర్యాగింగ్ వ్యవహారం కలకలం రేపింది. జూనియర్ విద్యార్థిపై సీనియర్ విద్యార్థితో పాటు మరి కొందరు దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లాకు చెందిన ప్రణవ్ దుండిగల్‌లోని ఎంఎల్‌ఆర్ఐటీ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతూ గండిమైసమ్మలోని ఓ గదిలో తోటి స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. జగద్గిరిగుట్టకు చెందిన శ్యామ్ ఇదే కళాశాలలో ద్వి తీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 23వ తేదీన కళాశాలలో ప్రణవ్ రూబిక్స్ క్యూబ్ ఆడుతుండగా అదే సమయంలో అటుగా వెళ్తున్న శ్యామ్ రంగులను త్వరగా సెట్ చేయాలని అన్నాడు. దీంతో ప్రణవ్ నిన్ను చూస్తే భయమేస్తుందని వ్యంగ్యంగా మాట్లాడటంతో ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. తోటి స్నేహితులు ఇరువురిని అక్కడి నుంచి పంపించారు. అనంతరం ప్రణవ్.. శ్యామ్ చదువుతున్న తరగతి గదికి వెళ్లి అతని కోసం వాకబు చేశాడు. విషయం తెలుసుకున్న శ్యామ్ కళాశాల ముగిసిన అనంతరం కళాశాల గేటు బయట ప్రణవ్‌ను అడ్డ గించి తన స్నేహితులతో కలిసి దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు శ్యామ్‌తో పాటు మరి కొందరిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో ప్రణవ్‌తో పాటు శ్యామ్ కూడా గాయపడినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ, డిసిప్లినరీ కమిటీ సభ్యులు ఇరువురిని కళాశాల నుంచి బహిష్కరించాలని నిర్ణయించినట్లు సమాచారం.

స్కిల్ డెవలప్‌మెంట్, సర్టిఫికేషన్ కోర్సులు

కళాశాల ప్రిన్సిపాల్ గంగరాజు

సాక్షి, సిటీబ్యూరో: నిజాంపేట్‌లోని గోకరాజు రంగరాజు ఫార్మసీ కళాశాలలో ఫార్మసిస్టుల కోసం నాలుగు రోజుల ఉచిత స్కిల్ అభివృద్ధి, సర్టిఫికేషన్ ప్రోగ్రాం మొదటి బ్యాచ్‌ను శనివారం ప్రారంభించామని కళాశాల ప్రిన్సిపాల్ గంగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన భాగస్వా మ్యంగా నిర్వహించబడిందని పేర్కొన్నారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇం డియా, తెలంగాణ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ వంటి కీలక సంస్థల మద్దతుతో ఈ కార్యక్రమాన్ని తెలంగాణలో రిజిస్టర్డ్ ఫార్మాసిస్టుల నైపుణ్యాలను మెరుగుపర చి, ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు చేదోడుగా నిలిచే ప్రయత్నం చేస్తున్నామ న్నారు. జీవ విజ్ఞాన రంగంలో నైపుణ్య లోటును పూడ్చటానికి ఈ ప్రోగ్రాం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

కారు ఢీకొట్టిన ఘటనలో దివ్యాంగుడి మృతి

జీడిమెట్ల: కారు ఢీకొట్టిన ఘటనలో దివ్యాంగుడు మృతి చెందాడు. ఈ ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. చింతల్ విజయనగర్ కాలనీకి చెందిన శివాజీ(65) కాళ్లు పనిచేయకపోవడం తో చేతుల సహాయంతో తిరుగుతుంటాడు. ఈనెల 14న ఉదయం 11 గంట లకు శివాజీ బయటకు వెళ్లి భగత్‌సింగ్ నగర్ అంబేడ్కర్ విగ్రహం సమీపంలో కూర్చున్నాడు. 12 గంటల సమయంలో ఓ కారు ప్రమాదవశాత్తు శివాజీని ఢీకొట్టింది. శివాజీ చేతులకు, కాళ్లకు, ముఖానికి గాయాలయ్యాయి. కారు డ్రైవర్ శివాజీని సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రిలో చేర్పించాడు. రెండు రోజుల అనంతరం ఇంటి వద్ద వదిలి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి గాయా లతో ఉన్న శివాజీ శుక్రవారం ఉదయం ఇంటి వద్ద మృతి చెందాడు. తన భర్త చావుకు కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య సుంద రమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సదరు కారు కూన శ్రావణ్‌గౌడ్‌కు చెందినదిగా తెలిసింది.

స్పోర్ట్స్ అండ్ డ్యూటీ మీట్‌లో గోల్డ్ మెడల్స్ సాధించిన ఇన్‌స్పెక్టర్



జీడిమెట్ల: సైబరాబాద్ కమిషనరేట్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ అండ్ డ్యూటీ మీట్‌లో జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ సత్తాచాటారు. మూడు విభాగాల్లో ఆయన గోల్డ్‌మెడల్ సాధిం చారు. ఫింగర్‌ప్రింట్స్, హ్యాండ్లింగ్ లిఫ్టింగ్ ప్యాకింగ్, మెడికో లీగల్ మూడు విభాగాల్లో ఆయన ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇన్‌స్పెక్టర్‌ను సీపీ అవినాష్ మహంతి అభినందించారు.

విద్యార్థినికి అసభ్యకర మెసేజ్‌లు : కేసు నమోదు

కుత్బుల్లాపూర్: విద్యార్థినికి అసభ్యకరమైన మెసేజ్‌లు పంపుతున్న లెక్చరర్‌పై పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల వివరాల ప్రకారం.. మైసమ్మగూడలోని మల్లారెడ్డి మేనేజ్ మెంట్ కళాశాలలో ఎంబీఏ చదువుతున్న విద్యార్థిని కళాశాలకు చెందిన ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటుంది. అదే కళాశాలలో ఎంబీఏ ఫ్యాకల్టీగా ఉన్న లెక్చరర్ స్వామి ఈ నెల 21న రాత్రి విద్యార్థిని వాట్సాప్‌కు అసభ్యకరమైన మెసేజ్‌లను పంపి వేధింపులకు గురి చేశాడు. ఈ విషయాన్ని విద్యార్థిని కళాశాల యాజమాన్యం దృ ష్టికి తీసుకువెళ్లినా స్పందించకపోవడంతో పేట్‌బషీరాబాద్ పోలీసులను ఆశ్ర యించింది. దీంతో పోలీసులు సదరు లెక్చరర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

కుత్బుల్లాపూర్: విద్యుత్ ఫీడర్ లైన్ల నిర్వహణ నేపథ్యంలో శనివారం సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని పేట్‌బషీరాబాద్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ పైపులైన్ రోడ్డు ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 11:30 గంటల వరకు జీడిమెట్ల ఎస్సీ కాలనీ, జెడ్ఆర్ అపార్ట్‌మెంట్స్, శ్వేత అర్యన్, ఆర్మ్‌స్ట్రాంగ్ అపార్ట్ మెంట్స్, ఆర్పీ నిర్మాణ్, సీఎంఆర్ స్కూల్ లేన్, 11కేవీ జయరామ్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జయరామ్‌న గర్, శ్రీకృష్ణనగర్, రుక్మిణి ఎస్టేట్స్, జేకే నగర్, చర్మాస్ ఫ్యాక్టరీ, 11కేవీ గాయత్రిన గర్ ఫీడర్ పరిధిలో గాయత్రినగర్, గోదావరి హోమ్స్, బీమ్ అండ్ కాలమ్స్ అపా ర్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.